# మహా గణపతి తర్పణం

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్
Regd. 192/2019

## శ్రీ మహా గణపతి తర్పణం

తర్పణం అనగా మన ఆనందాన్ని, సంతృప్తిని భగవంతునికి వ్యక్తపరచడం. శాస్త్ర వచనం ప్రకారం సూర్య భగవానుడు నమస్కారములతో ప్రసన్నం చెందుతారు. విష్ణు భగవానుడు మరియు సర్వలోక జనని అయిన అమ్మవారు, స్తోత్రములతో స్తుతించుట వలన మరియు పుష్పములతో అలంకరించుట వలన ప్రసన్నులవుతారు. పరమశివుడు అభిషేకములతో మరియు గణపతి తర్పణముతో ప్రసన్నులవుతారు.

ఈ 444 తర్పణములు సమర్పించి మహాగణపతిని ప్రసన్నం కావించుకొన్నచో దీర్ఘాయువు, ఆరోగ్యం, బలం, సంతృప్తి, మేధా శక్తి, కీర్తి, కవిత్వం, భక్తి పొందవచ్చును.

**గణపతి మూల మంత్రం:**

**ఓం శ్రీం హ్రీం క్లీం గ్లౌం గం గణపతయే వర వరద సర్వజనం మే వశమానయ స్వాహా |**

తర్పణమునకు కావలసిన వస్తువులు

1. ఆచమనపాత్ర, ఒక చిన్న పళ్లెం మరియు ఉద్ధరిణి (చెంచా)
2. సుగంధ జలమును తయారు చేసుకొనుటకు ఒక పెద్ద పాత్ర (రాగి, ఇత్తడి లేదా వెండి పాత్ర శ్రేష్ఠతరం)
3. వెడల్పు మూతి గలిగిన ఒక పాత్ర లేక ఒక తాంబాలం (ఇత్తడి లేదా వెండి పాత్ర శ్రేష్ఠతరం)

**గమనిక:** పైన చెప్పబడిన వస్తువుల చిత్రాలు చివరిలో చేర్చబడతాయి

గణపతి తర్పణం ప్రారంభించడానికి ముందుగా:

సుగంధ జలమును చేసుకొనవలెను. దీనికై, స్వచ్ఛమైన జలము తో పాత్రను నింపి, ఆ జలములో పసుపు పొడి మరియు గంధము పొడి కలుపు వలెను.

చతురస్రాకారపు బేస్ కలిగిఉన్న పిరమిడ్ ఆకారం లో పసుపు గణపతిని తయారుచేసుకొని మీ వైపు ఉన్న ముఖమునకు కుంకుమ పెట్టవలెను.

1. గురు ధ్యానం:
2. గణపతి ధ్యానం:
3. ఆచమనం:
4. ప్రాణాయామం:

నిత్య లఘు పూజా విధానం లో వివరించినట్లు

5. సంకల్పం :

అక్షతలు మీ కుడి చేతి పిడికిలిలోకి తీసుకోండి. పిడికిలి బిగించినాక బొటనవ్రేలు ముందుకు వంచి పిడికిలి పైన ఏర్పడే ఖాళీని రెండవ కణుపుతో మూసి మిగిలిన వ్రేలిని పైకి లేపి ఉంచాలి. తరువాత, ఆ కుడి చేతిని ఎడమ అరచేతి పై ఉంచండి, మీ రెండు చేతులను మీ కుడి తొడ పై ఉంచి ఈ క్రింది విధముగా సంకల్పము చెప్పవలెను.

**"మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీసిద్ధలక్ష్మీ సమేత శ్రీవల్లభ శ్రీమహాగణాధిపతి అనుగ్రహ సిద్ధ్యర్థం చతురావృత్తి తర్పణం కరిష్యే "**

అక్షతలను పసుపు గణపతి పై ఉంచవలెను

6. గణపతి ఆవాహనం:

మీ కుడి చేతిలోకి అక్షతలను తీసికొని గణపతి మూల మంత్రాన్ని 4 సార్లు చెప్పి

**"ఓం శ్రీం హ్రీం క్లీం గ్లౌం గం గణపతయే వర వరద సర్వజనం మే వశమానయ స్వాహా 'సిద్ధలక్ష్మీ సమేత శ్రీ వల్లభ శ్రీ మహాగణపతిం ఆవాహయామి'** అని చెప్పి పసుపు గణపతి పైన అక్షతలను ఉంచవలెను

7. తర్పణం:

గమనిక:

సుగంధ జలమును కుడి చేతి లోకి తీసుకున్న తరువాత **మాత్రమే** మంత్రమును చెప్పవలెను మరియు, 'తర్పయామి నమః' అని అన్నపుడు **మాత్రమే** గణపతి పై ఆ సుగంధ జలమును వేయవలెను.

### i) మూల మంత్రమునకు తర్పణం

కలశము లోని సుగంధ జలమును ఉద్ధరిణి తో మీ కుడి చేతిలో వేసుకుని ఈ క్రింది మంత్రమును చెప్పవలెను.

**ఓం శ్రీం హ్రీం క్లీం గ్లౌం గం గణపతయే వర వరద సర్వజనం మే వశమానయ స్వాహా తర్పయామి నమః**

తరువాత జలమును మీ ఉంగరం మరియు మధ్య వేళ్ళగుండా ప్రవహింప చేస్తూ పసుపు గణపతి పై వదలవలెను.

ఈ విధముగా 12 తర్పణాలు సమర్పించ వలెను.

### ii) బీజాక్షరములకు తర్పణములు

గణపతి మంత్రములోని ప్రతి ఒక్క బీజాక్షరము తోటి ఒక తర్పణం సమర్పించి తరువాత మొత్తం మూలమంత్రం తో ఒక తర్పణం సమర్పించవలెను.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఓం<br>1 | శ్రీం<br>2 | హ్రీం<br>3 | క్లీం<br>4 | గ్లౌం<br>5 | గం<br>6 | గ<br>7 | ణ<br>8 | ప<br>9 | త<br>10 | యే<br>11 | వ<br>12 | ర<br>13 | వ<br>14 |
| ర<br>15 | ద<br>16 | స<br>17 | ర్వ<br>18 | జ<br>19 | నం<br>20 | మే<br>21 | వ<br>22 | శ<br>23 | మా<br>24 | న<br>25 | య<br>26 | స్వా<br>27 | హా<br>28 |

| | | |
|---|---|---|
| 1 | ఓం స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 2 | శ్రీం స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 3 | హ్రీం స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 4 | క్లీం స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 5 | గ్లౌం స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 6 | గం స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 7 | గ స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 8 | ణ స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |

| | | |
|---|---|---|
| 9 | ప స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 10 | త స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 11 | యే స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 12 | వ స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 13 | ర స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 14 | వ స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 15 | ర స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 16 | ద స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 17 | స స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 18 | ర్వ స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 19 | జ స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 20 | నం స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 21 | మే స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 22 | వ స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 23 | శ స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 24 | మా స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 25 | న స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 26 | య స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 27 | స్వా స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |
| 28 | హా స్వాహా తర్పయామి నమః<br>మూల మంత్రం + తర్పయామి నమః | 4 సార్లు |

Total: 28 X4 X 2 = 224 తర్పణములు

### iii) మిథున దేవతలకు తర్పణములు

మిథున దేవతల జంటలు:

1. శ్రీ - శ్రీపతి
2. గిరిజ - గిరిజాపతి
3. రతి - రతిపతి
4. మహీ - మహీపతి
5. మహాలక్ష్మి - మహాలక్ష్మీపతి
6. బుద్ధి - ఆమోద
7. సమృద్ధి - ప్రమోద
8. కాంతి - సుముఖ
9. మదనావతి - దుర్ముఖ
10. మదద్రవ - అవిఘ్నం
11. ద్రావిణి - విఘ్నకర్తార
12. వసుధార - శంఖనిధి
13. వసుమతి - పద్మనిధి

ఈ క్రింది విధముగా ఒకొక్క జంటను 4 సార్లు వల్లెవేస్తూ మిథున దేవతలకు తర్పణములు సమర్పించ వలెను.

| | | |
|---|---|---|
| 1 | శ్రీం తర్పయామి నమః | 4 సార్లు |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| | శ్రీపతిం తర్పయామి నమః | |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| 2 | గిరిజాం తర్పయామి నమః | 4 సార్లు |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| | గిరిజాపతిం తర్పయామి నమః | |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| 3 | రతిం తర్పయామి నమః | 4 సార్లు |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| | రతిపతిం తర్పయామి నమః | |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| 4 | మహీం తర్పయామి నమః | 4 సార్లు |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| | మహీపతిం తర్పయామి నమః | |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| 5 | మహాలక్ష్మీం తర్పయామి నమః | 4 సార్లు |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| | మహాలక్ష్మీపతిం తర్పయామి నమః | |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |

| | | |
|---|---|---|
| 6 | బుద్ధిం తర్పయామి నమః | 4 సా॥ |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| | ఆమోదం తర్పయామి నమః | |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| 7 | సమృద్ధిం తర్పయామి నమః | 4 సా॥ |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| | ప్రమోదం తర్పయామి నమః | |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| 8 | కాంతిం తర్పయామి నమః | 4 సా॥ |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| | సుముఖం తర్పయామి నమః | |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| 9 | మదనావతిం తర్పయామి నమః | 4 సా॥ |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| | దుర్ముఖం తర్పయామి నమః | |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| 10 | మదద్రవాం తర్పయామి నమః | 4 సా॥ |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| | అవిఘ్నం తర్పయామి నమః | |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| 11 | ద్రావిణీం తర్పయామి నమః | 4 సా॥ |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| | విఘ్నకర్తారం తర్పయామి నమః | |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| 12 | వసుధారాం తర్పయామి నమః | 4 సా॥ |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| | శంఖనిధిం తర్పయామి నమః | |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| 13 | వసుమతిం తర్పయామి నమః | 4 సా॥ |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |
| | పద్మనిధిం తర్పయామి నమః | |
| | మూలమంత్రం + తర్పయామి నమః | |

8. **తీర్థ స్వీకరణ:**

ఈ పాటికి మీ పసుపు గణపతి కరిగి పోయి, పళ్ళెము లో పసుపు నీళ్లు మాత్రమే ఉంటాయి. ఈ క్రింది మంత్రము చెప్తూ ఆ జలమును మీ శిరస్సు పై చల్లుకుని మీ ఇంట్లో సభ్యులు అందరి పై కూడా చల్లండి. కొద్దిగా నీటిని తీర్థంగా పుచ్చుకోండి - ఒక చెంచాడు జలమును మీ కుడి చేతిలోకి తీసుకొని పై పెదవిని తాకకుండా స్వీకరించవలెను.

**"ఆయుర్ ఆరోగ్యం ఐశ్వర్యం బలం పుష్టిర్ మహద్ యసహా కవిత్వం భుక్తి ముక్తీచా చతురావృత్తి తర్పణాత్"**

మిగిలిన తర్పణ జలమును స్నానమాచరించుటకు లేదా మొక్కలకు జలముగా వాడ వచ్చును

**గమనిక:** ఈ తర్పణములను 41 రోజులు నిర్విఘ్నముగా సమర్పించవలెను

యే మనుష్యా: మాం ఆశ్రిత:!
తాన్ సర్వేస్య: కర్మ వినాశన: లభై!!